# బీఆర్ఎస్ నేతల పాదయాత్ర సక్సెస్



గణేశ్‌గడ్డకు పాదయాత్రగా వెళ్తున్న సింధూఆదర్శ్‌రెడ్డి దంపతులు, బీఆర్ఎస్ శ్రేణులు

- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలో నూతనోత్తేజం
- వందలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు కృషి

పటాన్‌చెరు రూరల్/ పటాన్‌చెరు / రామ చంద్రాపురం/ అమీన్‌పూర్ / గుమ్మడిదల, ఏప్రిల్ 9 : ఆర్సీపురం నుంచి రుద్రారం గణేశ్ గడ్డ వరకు బీఆర్ఎస్ నేతలు పాదయాత్ర నిర్వ హించారు. భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధిస్తే గణేశ్‌గడ్డ వరకు పాదయాత్ర చేస్తామని స్వామివారిని మొక్కుకున్నారు. ఆ మె మొక్కులో భాగంగా బుధవారం సిం ధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు పాదయాత్ర చేశా రు. ఆర్సీపురంలోని ఆదర్శ్‌రెడ్డి నివాసం నుంచి బుధవారం తెల్లావారుజామున పాదయాత్ర మొదలైంది. బీఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు ఆదర్శ్‌రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున చేరు కొని పాదయాత్రలో పాల్గొన్నారు. ము స్లింలు ఆదర్శ్‌రెడ్డికి దట్టి కట్టి పాదయాత్రకు స్వాగతం పలికారు. ఆర్సీపురంలోని బీరంగూడ కమాన్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఓల్డ్ ఆర్సీ పురంలో ఉన్న బొడ్రాయికి సింధూ ఆదర్శ్‌రెడ్డి పూజ చేసి అక్కడి నుంచి జాతీయరహదారి పైన అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి గణేశ్‌గడ్డ ఆలయానికి పాదయాత్రగా వెళ్లారు.

ఆర్సీపురం నుంచి గణేశ్‌గడ్డ వరకు బీఆర్ఎస్ శ్రేణులు పాదయాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సింధూఆదర్శ్‌రెడ్డి పాదయాత్రతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్ ఏర్పడింది. ఇటీ వల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో–ఆర్డినేటర్‌గా ఆదర్శ్‌రెడ్డిని నియమించిన విషయం తెలి సిందే. ఈ నేపథ్యంలో పాదయాత్ర కూడా బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు దోహదపడిందని బీఆర్ఎస్ నాయకులు తెలి పారు. ఆర్సీపురం నేతలు రాజేశ్వర్‌రెడ్డి, కుమా ర్‌గౌడ్, జగన్నాథ్‌రెడ్డి, అంజయ్య, సోమిరెడ్డి, బాబ్జీ, నర్సింహ, అజీముద్దీన్, వెంకట్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, సుధాకర్, రఫీక్, గౌస్, కుత్బుద్దీన్, మహేశ్‌గౌడ్, కృష్ణకాంత్, సాయి, రాణి, శ్రీలత పాల్గొన్నారు.

**పటాన్‌చెరు రూరల్‌లో..**

బీరంగూడ కమాన్ నుంచి రుద్రారం వర కు గణేశ్ మందిర్ వరకు నిర్వహించిన పాద యాత్ర విజయవంతం కావడంతో నాయకు లు, కార్యకర్తలో నూతనోత్తేజం కనిపిస్తుంది. పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభం తీసుకువచ్చేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు నాయకులను సమ న్వ యం చేస్తున్నారు. నియోజకవర్గంలోని పటా న్‌చెరు, అమీన్‌పూర్, రామచంద్రపురం, జి న్నారం , గుమ్మడిదల మండలం నుంచి బీఆ ర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. గణేశ్ మందిర్‌లో మాజీ మంత్రి హ రీశ్‌రావు, శాసన మండలి ప్రతిపక్షనాయకుడు మధుసూదన్‌చారి, సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్‌చెరు కార్పొ రేటర్ మెట్టుకుమార్‌యాదవ్‌తో పాటు నియో జకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలించారు.



ఆర్సీపురంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన సింధూఆదర్శ్‌రెడ్డి దంపతులు

**గుమ్మడిదలలో..**

పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కో–ఆర్డినేటర్ సిందూఆదర్శ్‌రెడ్డి నిర్వహించిన పా దయాత్రకు గుమ్మడిదల బీఆర్ఎస్ నాయకు లు తరలివెళ్లారు. మండల బీఆర్ఎస్ నాయ కులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, రాజశేఖర్, మం డల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, నరహరి తదితర నాయకులు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌నేత ఆదర్శ్‌రెడ్డిని శాలువాలతో సన్మా నించారు.

**అమీన్‌పూర్‌లో..**

పటాన్‌చెరు నియోజక బీఆర్ఎస్ కో–అ ర్డినేటర్ అదర్శ్‌రెడ్డి, భారతినగర్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డిల ఆధ్వర్యంలో రామచంద్రా పురం నుంచి గణేశ్‌గడ్డ వరకు నిర్వహించిన పాదయాత్రకు అమీన్‌పూర్ మున్సిపల్ నుంచి నేతలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మాజీ కౌన్సి లర్ కవితా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పం చ్ కృష్ణ, నాయకులు ప్రమోద్‌రెడ్డి, జగదీశ్, గోపా ల్, యూసూస్, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.



బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డిని సన్మానిస్తున్న గుమ్మడిదల నాయకులు

## ఆర్థిక సాయం



పీచెర్యాగడి తండాలో ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

కోహీర్, ఏప్రిల్ 9 : మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ప్రసాద్‌రెడ్డి బుధవారం ఓ నిరుపేద వివా హానికి ఆర్థిక సాయం అందించారు. పీచె ర్యాగడి తండాకు చెందిన రమావత్ శంకర్, శాంతిబాయి కూతురి వివాహానికి రూ.10 వేలు ఆర్థిక సాయం చేసినట్లు కేపీఆర్ సై న్యం సభ్యులు తెలిపారు. వినోద్‌కుమార్ రాథోడ్ ఉన్నారు.

**కందిలో..**

కంది, ఏప్రిల్ 9: అనారోగ్యంతో ఇబ్బం ది పడుతున్న పేద విద్యార్థికి పాఠశాల ఉపా ధ్యాయులు అండగా నిలిచి బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. కంది లక్ష్మీన గర్ ప్రాథమిక పాఠశాలలో నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థిని పల్లవి అనారో గ్యంతో 15 రోజులుగా దవాఖానలో చికిత్స పొందుతున్నది. ప్రధానోపాధ్యాయురాలు లీలావతి, ఉపాధ్యాయుడు ఎండీ ఖరొద్దీన్ రూ.5వేల నగదును అందజేశారు.

## ఇబ్బందులు రానివొద్దు

నాగల్‌గిద్ద, ఏప్రిల్ 9 : గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బందులు రానివ్వద్దని ఎంపీడీవో మహేశ్వర్ రావు అధికారులకు సూచిం చారు. బుధవారం మండల పరిధిలోని ఇర క్‌పల్లి గ్రామానికి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనులు, నర్సరీ లు, ఇందిరమ్మ ఇండ్లు నిర్వహణ, గ్రామా ల్లో పరిసరాల పరిశుభ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనాలు చేశారు. ప్రభు త్వ పాఠశాలకు సందర్శించి విద్యార్థుల సమస్యల అడిగి తెలుసుకున్నారు. విఠల్ పాటిల్, కరీంసాబ్, తుకారాం, శివాజీ తది తరులు ఉన్నారు.

## పెట్రోల్,గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన సీపీఎం నాయకులు



జహీరాబాద్ తహసీల్ ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

జహీరాబాద్, ఏప్రిల్ 9 : కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జహీరాబాద్ ఏరి యా కమిటీ సభ్యుడు మహి పాల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పట్టణం లోని తహసీల్ ఆవరణలో పెంచిన ధరలకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహ నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు, బడాబాబులకు అనుకూ లంగా పనిచేస్తూ, లాభాలను తెచ్చిపెట్టే విధం గా పనిచేస్తుందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచి ఇబ్బందు లకు గురిచేయడం సరికాదన్నారు. ఇప్పటి కైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంట నే తగ్గించాలని, లేని పక్షంలో సీపీఎం ఆధ్వ ర్యంలో ఆందోళనలను తీవ్రతారం చేస్తామని హెచ్చరించారు. నాయకులు నర్సింహులు, శ్రీకాంత్, సలీమొద్దీన్, దుర్గాప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో..**

నారాయణఖేడ్, ఏప్రిల్ 9 : వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ బుధవారం నారాయణఖేడ్‌లో సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొ మ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి ఆనంద్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర లను పెంచి పేదలపై మరింత భారం మోపిం దన్నారు. వంటగ్యాస్‌తో పాటు పెట్రోల్, డీజి ల్, నిత్యవసర సరుకుల ధరలను తగ్గించే దిశ గా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నా రు. నాయకులు చిరంజీవి, అశోక్, దత్తురెడ్డి, సతీశ్,సంజీవ్, నారాయణ పాల్గొన్నారు.

## 64వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్ష



గుమ్మడిదలలో రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులు

గుమ్మడిదల, ఏప్రిల్ 9 : రిలే నిరాహారదీ క్షలు చేస్తున్న రాష్ట్ర సర్కారు స్పందించకపోవ డంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో ఏర్పా టు అవుతున్న డంపింగ్‌యార్డు ఎంఎస్ బ్ల్యూ) ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవా రానికి 64వ రోజుకు చేరుకున్నాయి. ఇప్పటి కైనా ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు చిన్నపాపని కుమార్‌గౌడ్, మంద భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సిం హారెడ్డి, సదానందరెడ్డి, రామ్‌ప్రసాద్, వినో ద్‌గౌడ్, సంజీవరెడ్డి, భిక్షపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్

సదాశివపేట, ఏప్రిల్ 9 : పిల్లలకు చట్టా లపై అవగాహన ఉండాలని న్యాయసేవాధి కార సంస్థ జిల్లా కార్యదర్శి రమేశ్ అన్నారు. బుధవారం జాతీయ న్యాయసేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ప్రకా రం జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాగునీరు రహదారి పాలు



ముత్తంగి జాతీయ రహదారిపై వృథాగా పోతున్న మిషన్ భగీరథ తాగునీరు

పటాన్‌చెరు రూరల్, ఏప్రిల్ 9 : ముత్తంగి జాతీయ రహదారిపై తాగునీరు వృథాగా పోతున్నది. బుధవారం పటాన్ చెరు మం డలం ముత్తంగిలో న్యూటౌన్ హోటల్ ఎదుట మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోయింది. పగిలిని పైప్‌లైన్ ద్వారా తాగునీరు వృథాగా అవుతున్నది. 34 రోజులుగా ముత్తంగి, చిట్కుల్‌లోని పలు కాలనీలకు తాగునీటి సరఫరా నిలిచిపో యింది. పలు చోట్ల రోడ్డు విస్తరణ కాం ట్రాక్టర్ గ్రీడ్ పైపులను పగలగొట్టడంతో నెల రోజులుగా మరమ్మతులు నిర్వహిస్తు న్నారు. మంగళవారం రోజు నీటి ట్రా యల్స్ నిర్వహించారు. తర్వాత రోజే పైపులు పగిలి తాగునీరు రోడ్లపాలవుతు న్నది. వేసవిలో తాగునీరు వృథా అవు తున్నా అటు మిషన్ భగీరథ గ్రీడ్, ఇం ట్రా అధికారులు, ఇటు తెల్లాపూర్ మున్సి పాలిటీ అధికారులు కానీ పట్టించుకో వడం లేదని స్థానికులు వాపోతున్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



కంది మాజీ ఎంపీపీ సరళాపుల్లారెడ్డి కూతురు వివాహానికి మాజీ మంత్రి హరీశ్ రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం కందిలోని ఎల్ఎన్ ఫంక్షన్‌హా ల్‌లో జరిగిన వివాహానికి మాజీమంత్రి హరీ శ్‌రావుతో పాటు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి నాయకులు జైపాల్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీహరి, రాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మనోహర్‌గౌడ్, రాజేందర్, వెంకటేశం, కా సాల బుచ్చిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

**-కంది, ఏప్రిల్ 9**

## ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను వెంటనే అందించాలి

జహీరాబాద్, ఏప్రిల్ 9 : ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలను వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ డీవైఎ ఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధ వారం స్థానిక తహసీల్‌లో సంబంధిత అధి కారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు మాట్లా డుతూ రాజీవ్ యువ వికాస పథకానికి దర ఖాస్తులు చేసుకునేందుకు ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పని సరి కగా, వాటి కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ సకా లంలో జారీ చేయకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. సంబంధిత శాఖాధికా రులు వెంటనే తగు చర్యలు తీసుకొని సర్టిఫి కెట్లను వెంటనే అందించేలా చూడాలన్నారు. నాయకులు తుల్జారాం, రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పరిశ్రమ చేయూత



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న పరిశ్రమ ప్రతినిధులు

జిన్నారం, ఏప్రిల్ 9 : మున్సిపాలిటీ పరి ధిలోని రెండో వార్డు బీసీ కాలనీలోని ప్రాథ మిక పాఠశాలకు సాయి లైఫ్ సైన్స్ పరిశ్రమ యాజమాన్యం రూ. 45 వేల విలువచేసే నోట్ పుస్తకాలు ఇతర పరికరాలను విద్యార్థు లకు అందజేశారు. హెచ్ఎం అంజయ్య, రిటై ర్డ్ హెచ్ఎం శశిధర్, ఉపాధ్యాయులు కోటేశ్వ రమ్మ, విద్యార్థులు, పరిశ్రమ సిబ్బంది పాల్గొ న్నారు.

## డీట్ అంతర్జాల వేదిక ప్రారంభం

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 9 : యువత ఉపాధి అవకాశాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వ ర్యంలో 'డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణ' (డీట్) ప్రారంభించిందని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ తుల్జానాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దర ఖాస్తు పూర్తి చేసుకున్న యువతకు వారి అర్హ తలకు అనుగుణంగా ఉద్యోగ సమాచారం అందిస్తుందన్నారు. డీట్ యాప్ సేవలు పొందడానికి డీట్ అధికారిక వెబ్‌సైట్ https ://deet.telangana.gov.in/ సంప్ర దించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు.

## మహాత్మా జ్యోతిబాపులే జయంతికి ఏర్పాట్లు పూర్తి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 9: మహాత్మా జ్యోతిబాపులే 199వ జయంతికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వెను కబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న సంగారెడ్డిలోని ఆర్ అండ్ బీ కార్యాలయం పక్కన గల మహాత్మా జ్యోతి బాపులే విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించనున్నారు. అనంతరం కల్వకుంట రోడ్డులో సభ ఏర్పాటు చేసి సామాజిక న్యాయం, సమానత్వంపై ప్రజల్లో అవగా హన కల్పించేలా ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు.

## ఝరాసంగం తహసీల్దార్‌గా కరుణాకర్‌రావు



బాధ్యతలు స్వీకరిస్తున్న కరుణాకర్‌రావు

ఝరా సంగం, ఏప్రిల్ 9 : ఝరా సంగం నయబ్ తహసీల్దార్‌గా కరుణాకర్ రావు బుధవారం పదవీ బాధ్య తలు చేపట్టారు. గతంలో గుమ్మ డిదల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. రెవెన్యూ కార్యాలయ అధి కారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించు కొని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పటి వరకు ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన యాసిన్‌ఖాన్ నిజాంపేట్ మం డలానికి బదిలీపై వెళ్లారు.

### సదాశివపేట డిప్యూటీ తహసీల్దార్‌గా బాలరాజ్

సదాశివపేట, ఏప్రిల్ 9 : సదాశివపేట డిప్యూటీ తహసీల్దార్‌గా బాలరాజ్ బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేసిన వీరేశం నారాయణఖేడ్ డివిజన్ కొనేరు రం గారావు కమిటీ డిప్యూటీ తహసీ ల్దార్‌గా బదిలీపై వెళ్లారు. కల్హేర్ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేసిన బాల రాజ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న బాలరాజ్

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

జిన్నారం, ఏప్రిల్ 9 : జిన్నారం మం డలం గడ్డపోతారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతు న్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. సర్వేనెంబర్ 27లో ఎలాంటి అను మతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరు గుతున్న రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావి స్తోందని స్థానికులు ఆరోపించారు. ఇప్పటి కైనా అక్ర మ నిర్మాణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామస్తులు డిమాం డ్ చేశారు.

## పోషణ పక్షం విజయవంతం చేయాలి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 9 : జిల్లాలో పోషణ పక్షం విజయవంతం చేయాలని అద నపు కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 22 వరకు పోషణ అభియాన్ ఆధ్వ ర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని అధికారులను ఆదేశిం చారు. రక్తహీనత, తక్కువ బరువుతో జన నాలు, పోషకాహార లోపాలను తగ్గించేం దుకు లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించా లన్నారు. డీడబ్ల్యూవో లలితా కుమారి, డీఆ ర్డీవో జ్యోతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ గాయత్రిదేవి, జడ్పీ సీఈవో జాన కిరెడ్డి, సీడీపీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



మామిడిపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

కంది, ఏప్రిల్ 9 : కంది మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామ అంగ న్‌వాడీ కేంద్రాన్ని బుధవారం అదన పు కలెక్టర్ చంద్రశేఖర్ తనిఖీ చేశారు. పిల్లలకు ఇస్తున్న పోషక ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పాఠశాల భవనంలో అంగన్‌వాడీ కేం ద్రం నడుస్తుందని, ఇది శిథిలావస్థకు చేరి వర్షం పడితే కురుస్తుందని అద నపు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. డీపీవో సాయిబాబా, ఎంపీడీవో శ్రీని వాస్, ఎంపీవో మహేందర్‌రెడ్డి ఉన్నారు.

## ఘనంగా జోగినాథ స్వామి రథోత్సవాలు



జోగినాథ స్వామి జాతర ఘనంగా సాగు తున్నది. ఉత్సవాల్లో భాగంగా బుధవారం జోగినాథస్వామికి అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అగ్నిగుండాలు నిర్వహించగా భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**-అందోల్, ఏప్రిల్ 9**

## అధికారులు లేక అవస్థలు




కోహీర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం

కోహీర్, ఏప్రిల్ 9 : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. అప్పుడే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉండవు. కానీ సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో అధికారుల కొరత వెంటాడుతున్నది. ముఖ్య మైన శాఖల అధికారులు అందు బాటులో లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోహీ ర్ మండల పంచాయతీ అధికారి వినోద్ కుమార్ నెల కింద సిద్దిపేట జిల్లాకు బదిలీ అయ్యారు. ఇంత వరకు ఆయన స్థానంలో ఎవరూ కూడా విధుల్లో చేరలేదు. దీంతో పంచాయతీల అభివృద్ధి, సమస్యలు, కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ లేకుండా పోయింది. మండలానికి ముఖ్య భూమిక పోషించే ఎంపీవో లేకపోవడంతో ఆయా గ్రామాల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయి. సూపరింటెండెంట్ అంజయ్య వట్‌పల్లి మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ డిప్యుటేషన్‌పై కొనసాగుతున్నారు. సీనియర్ అసిస్టెంట్ శంకర్ కూడా డిప్యుటేషన్‌పై నాగ ల్‌గిద్ద మండలంలో విధులు నిర్వహిస్తుం డడం విశేషం. మండలానికి పంచాయతీ రాజ్ ఏఈ లేకపోవడంతో సీసీ రోడ్లు, పంచా యతీల భవన నిర్మాణాలు, తదితర పనులు చేయించేవారు కరువయ్యారు. ఎంఈవో కూడా ఇన్‌చార్జితో కొనసాగుతుండడం కొస మెరుపు. కవేలి, కొత్తూర్(కే), పీచెర్యాగడి తండా పంచాయతీ కార్యదర్శులు కూడా డిప్యూటేషన్‌పై ఇతర మండలాల్లో విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. మండలంలో గ్రామాల సమస్యల పరిష్కారానికి అను నిత్యం కృషి చేయాల్సిన అధికారులు లేకపో వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. సరిపడా అధికారులు లేక ఎన్నికలు కూడా నిర్వహించేందుకు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. మండల పం చాయతీ అధి కారి, సూపరింటెండెంట్, సీనియర్ అసి స్టెంట్, పంచాయతీ రాజ్ ఏఈ, ఎంఈవో, తదితర ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయా లని మండల ప్రజలు కోరుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మనూరు, ఏప్రిల్ 9 : సీఎంఆర్ఎఫ్ చెక్కు ను మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం అందజేశారు. మనూరు మండల పరిధిలోని తోర్నల్ గ్రామానికి చెందిన కొటా రి మాణిక్ దవాఖాన ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.40,500 చెక్కును కుటుం బ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షుడు నగేశ్, మోసిన్, కుమరు సంఘం తాలూక ఉపాధ్యక్షుడు మల్గొండ, దత్తు, కాశీనాథ్, లాలప్ప ఉన్నారు.



లబ్ధి దారుడికి చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న గుమ్మడిదల నాయకులు

గుమ్మడిదల,ఏప్రిల్ 9 : మండల తహ సీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పరమేశం ను పలువురు నాయకులు కలిసి శుభాకాం క్షలు తెలిపారు. బుధవారం గుమ్మడిదల మండ ల తహసీల్దార్ పరమేశం మండల నాయకులు మూడు చింతల నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు చిమ్ముల నర్సింహారెడ్డి, తులసి దాసు, నాయకులు సంతోశ్‌రెడ్డి, లలిత తది తరులు మర్యాదపూర్వకంగా తహసీల్దా ర్‌ను కలిసి సన్మానించారు. రెవెన్యూ సమ స్యలను పరిష్కరించి ప్రజలకు అండగా ఉండాలని కోరారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె నోటీసులు

సదాశివపేట, ఏప్రిల్ 9 : తమ సమ స్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ అనితకు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సంద ర్భంగా గ్రామ పంచాతీయ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ మాట్లాడుతూ పెరి గిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, తక్షణమే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు యాదమ్మ, రాంచందర్, ఆనం దం, చంద్రయ్య, వెంకటేశం, కిష్టయ్య, ఏవ న్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం



సరితా దేవి (ఫైల్ )

జిన్నారం, ఏప్రిల్ 9 : ఓ మతిస్థిమితం లేని మహిళ అదృశ్యమైన సం ఘటన బొల్లారం పోలీ స్ స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌లో చోటు చేసుకుంది. సీఐ రవీం దర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీహారు రాష్ట్రానికి చెందిన బిర్జుసా భార్య సరిత దేవి (35)తో పారిశ్రామికవాడలోని బాలాజీ నగర్‌లో ఉంటున్నాడు. సరితా దేవికి కొంతకాలంగా మతిస్థిమితం లేదు. పది రోజుల కింద ఇంటి నుంచి వెళ్లి తిరిగి వచ్చింది. 8తేదీన రాత్రి మరోసారి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్నివీర్ దరఖాస్తు గడువు పెంపు

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 9 : భారత సైన్యంలో అన్ని కేటగిరీల్లో నియామకానికి విడుదల చేసిన దరఖాస్తు గడువును ఈ నెల 25తేదీ వరకు పెంచినట్టు కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. భారత సైన్యంలో నియా మక సంవత్సరం 2025–26 కోసం అగ్ని వీర్ జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్. ఇతర హోదాల నియామక నోటిఫికేషన్‌ను 2025 మార్చి 12న www.joini ndi anarmy.nic.in వెబ్‌సైట్‌లో విడుదల చేయబడిందన్నారు. ఆన్‌లైన్ కామన్ ఎం ట్రెన్స్ పరీక్షకు నమోదు గడువును గడు వును పొడిగించినందున ఆసక్తి, గల అభ్య ర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.